


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
అక్టోబర్ 8, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## తుదిదశకు మావో తీవ్రవాదం

- ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణ
- తీవ్రవాదం అంతానికి కలిసి పనిచేద్దాం
- ఆయుధాలు వదిలేసిన 13 వేల మందికి పైగా మావోలు
- గిరిజనులకు అభివృద్ధి పథకాలు చేర్చాలన్నదే లక్ష్యం
- మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల సమావేశంలో అమిత్ షా



.. వివరాలు 2లో

## మాల్దీవులకు ఎల్లవేళలా భారత్ అండ

### అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు కు ప్రధాని హామీ

### ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి భేటీలో పలు చర్చలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 :** మాల్దీవులకు గతంలో మాదిరే భారత్ అండ ఉంటుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో అండగా ఉంటామని అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ , మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మధ్య సోమవారం ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భేటీ అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. ఈసందర్భంగా మాల్దీవులతో భారత్‌కున్న చిరకాల స్నేహం గురించి మోడీ గుర్తు చేశారు.

మిగతా 2 లో



## ఆ కేటాయింపుల్లో జోక్యం చేసుకోలేం

**పారిశ్రామిక, ఐటీ అభివృద్ధికే ప్రభుత్వ ప్రోత్సాహకాలు**

**పనులు ప్రారంభించని ఇందూ టెక్ జోన్, బ్రాహ్మణి.. స్టార్‌గేజ్, అనంత టెక్నాలజీ, జేటీ హెూల్డింగ్స్‌లకు భూ కేటాయింపు రద్దు చేసి స్వాధీనం చేసుకోవాలి**

**2001-2006 మధ్య 4,156 ఎకరాల భూ కేటాయింపులు**

**17 ఏళ్లకుపైగా సుదీర్ఘ విచారణ జరిపిన హైకోర్టు**

**62 కంపెనీలు, పిటిషన్ల వాదనలు విన్న ధర్మాసనం**

**ఎట్టకేలకు తుదితీర్పు వెల్లడించిన సీజే బెంచ్**

హైదరాబాద్: ఉమ్మడి రాష్ట్రంలో 2001 నుంచి 2006 మధ్య పరిశ్రమలకు జరిగిన భూ కేటాయింపుల్లో జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహా వివిధ పరిశ్రమల అభివృద్ధికే సర్కార్ రాయితీ, ప్రోత్సాహకాలు కల్పించిందని స్పష్టం చేసింది. అయితే భూ కేటాయింపు జరిగినా, ఇప్పటివరకు

(మిగతా 2వ పేజీలో)

# అమృత్ 2 కింద సాయం చేయండి

**రూ.17,000 కోట్లతో సీవరేజ్ ప్రాజెక్టు..**

**7,444 కిలోమీటర్ల మేర సివరేజ్‌ల నిర్మాణం**

**27 మునిసిపాలిటీలు కలిపి మాస్టర్ ప్లాన్**

**మెట్రో రెండో దశ భారం సగం భరించాలి**

**కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి**

**సివరేజ్ డీపీఆర్‌ను అందజేసిన ముఖ్యమంత్రి**

**వరద నష్టం పనులకు రూ.5438 కోట్లివ్వండి**

**ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రంభీమ్ జిల్లాల్ని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించండి**

**విభజన సమస్యలను పరిష్కరించండి**

**హెూంమంత్రి అమిత్ షాకు రేవంత్ విజ్ఞప్తి**



న్యూఢిల్లీ, అక్టోబరు 7 : మూసీ ప్రక్షాళన విషయంలో దూకుడు మీదున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నగరంలోని సీవరేజ్‌ను మూసీలో కలవకుండా చూసేందుకు ఉద్దేశించిన హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్(సీఎస్ఎంపీ)కు కేంద్ర ప్రభుత్వం సాయం కోరారు. మాస్టర్ ప్లాన్‌ను అమృత్ 2.0లో చేర్చి ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను అభ్యర్థించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన రేవంత్‌రెడ్డి సోమవారం నిర్మాణ్ భవన్‌లో ఖట్టర్‌తో భేటీ అయ్యారు. హైదరాబాద్‌తో పాటు సమీప 27 పురపాలక సంఘాలతో కలుపుకొని 7,444 కి.మీ మేర రూ.17,212.69 కోట్లతో సీఎస్ఎంపీకి డీపీఆర్‌ను రూపొందించినట్లు తెలిపారు. సదరు డీపీఆర్‌ను కేంద్ర మంత్రికి సీఎం అందజేశారు. ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ ప్రజల జీవన ప్రమాణాలు ఉండాలనే లక్ష్యంతో నగరంతో పాటు సమీప మునిసిపాలిటీలలో 100 శాతం ద్రవరూప వ్యర్థాలను శుద్ధి చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. హైదరాబాద్‌లో మురుగు శుద్ధి వ్యవస్థ పురాతనమైనదని, ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా లేదని తెలిపారు. సమీప పురపాలక సంఘాల్లోనూ సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేదని చెప్పారు. హైదరాబాద్‌లో మూసీ నది 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తోందని, దానికి ఇరువైపులా కలిపి 110 కిలోమీటర్ల మేర నగరంలోని మురుగు అంతా మూసీలోనే చేరుతోందని వివరించారు. ఈ మురుగు మూసీలో

(మిగతా 2వ పేజీలో)



## హైడ్రాకూ ఓ మొబైల్ యాప్

చెరువులు, ప్రభుత్వ స్థలాలపై నిఘా

ఆక్రమణలపై ఫిర్యాదుచేసేలా రూప కల్పన

త్వరలో అందుబాటులోకి అప్లికేషన్

చెరువుల పూర్వవైభవానికి హైడ్రా ప్రణాళిక

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 7 : మహా నగరంలో చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలపై నిరంతర నిఘాకు హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) చర్యలు తీసుకుంటోంది. ఆక్రమణలపై పౌరులు ఫిర్యాదు చేసేలా మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కసరత్తులు చేస్తోంది. ఇక నుంచి కబ్జాలను నియంత్రించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకునేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ మేరకు సోమవారం జరిగిన లేక్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశంలో ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఆక్రమణల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు యాప్‌ను రూపొందించాలని హైడ్రా నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆక్రమణల ఫొటోలను అప్‌లోడ్ చేయడం ద్వారా ఫిర్యాదు నమోదవుతుంది. సంబంధిత ప్రాంత బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాయి. యాప్ రూపకల్పన బాధ్యతలను ఓ ఏజెన్సీకి అప్పగించినట్టు హైడ్రా వర్గాలు పేర్కొన్నాయి. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గుర్తింపునకు రెవెన్యూ, ఇరిగేషన్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ(ఎన్ఆర్ఎస్ఏ), స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్(ఎస్ఆర్ఎస్‌సీ), సర్వే ఆఫ్ ఇండియా

(మిగతా 2వ పేజీలో)

## ప్రజాపాలనలో విద్యకు అత్యధిక ప్రాధాన్యం

- ప్రతి స్కూల్‌కు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం
- శానిటేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయింపు
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం



**హైదరాబాద్, అక్టోబర్ 7 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలనలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇప్పటికే పాఠశాలలో 1100 కోట్లతో 25 వేల స్కూల్‌లకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. గత 10 సంవత్సరాలుగా బదిలీలు, ప్రమోషన్లు లేక ఇబ్బం దులు పడుతున్న ఉపాధ్యాయ లోకానికి 19 వేల ప్రమోషన్లు, 35 వేల బదిలీలు చేపట్టామని తెలిపారు.

## మాది ముమ్మాటికీ ప్రజా ఎజెండా



.. వివరాలు 2లో

- ప్రభుత్వానికి వ్యక్తిగత ఎజెండా లేదు
- చెరువుల, నాలాల ఆక్రమనలు తొలగించాల్సిందే
- గత పదేళ్లలో నగరం చుట్టూ చెరువుల ఆక్రమణలు
- మూసీ సుందరకీరణలో పేదలకు న్యాయం చేస్తున్నాం
- విమర్శలే ఎజెండాగా విపక్షాలు పనిచేస్తున్నాయి
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ

## రుణమాఫీపై చెప్పిందేమిటి.. చేసిందేమిటి?

### ప్రధానికి సిఎం రేవంత్ లేఖపై బీజేఎల్పీ నేత స్పందన

### సమాధానం చెప్పాలన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి




**హైదరాబాద్, అక్టోబర్ 7 :** రుణమాఫీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్య లను విమర్శిస్తూ సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయడాన్ని తెలంగాణ శాసనసభ బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఖండిం చారు. సీఎం లేఖ వాస్తవాలకు దూరంగా ఉందని ఆయన అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మేలు చేసేందుకే ప్రధానికి అబద్ధాలతో కూడిన లేఖ రాశారంటూ మహేశ్వర్ రెడ్డి మం డిపడ్డారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధ మని, వేదిక ఖరారు చేయాలంటూ సీఎం రేవంత్‌కు సవాల్ విసురుతూ బహిరంగ లేఖ రాశారు.

మిగతా 2 లో

# "దైవ సంకల్పం లేనిదే ఏ మానవుడు లోక కళ్యాణ కారక సత్కార్యం చేయలేడు": రమణానంద







యాదాద్రి భువనగిరి, వార్తమిర్రర్ : దేవి నవరాత్రులలో 5వ రోజు శ్రీచక్ర ప్రతిష్ఠలలో భాగంగా మహర్షి వారి కుటుంబ సభ్యులు శివ శక్తి సాయి సన్నిధానంలో నాలుగు శ్రీచక్రాలకు ద్రవ్య సమర్పణ చేసి యంత్ర ప్రతిష్ఠ మరియు శ్రీచక్ర ప్రతిష్ఠ చేశారు. శ్రీచక్ర దాతలచే కామేశ్వరీ కామేశ్వర శ్రీచక్రాలయంలో, మహామేరు శ్రీచక్రాలయంలో, శ్రీ పార్వతీ పరమేశ్వర సన్నిధానాలలోని 191 శ్రీచక్రాలకు, 10 శివలింగాలకు మరియు పంచలోహ దేవతా విగ్రహాలకు ద్రవ్య సమర్పణ, యంత్ర ప్రతిష్ఠ చేసి శ్రీచక్రాలను మహర్షి వారి సమక్షంలో ప్రతిష్ఠ చేశారు. ఐదు రోజులుగా జరుగుతున్న శ్రీచక్ర ప్రతిష్ఠలు 1022 శ్రీచక్రాలకు ఈరోజుతో 769 శ్రీచక్రాలను, 10 శివలింగాలను ప్రతిష్ఠాపనం పూర్తయింది. ఇంకా 253 శ్రీచక్రాలను, 22 శివలింగాలను ప్రతిష్ఠించవలసియున్నది.సాయంత్రం 250 శ్రీచక్రాలకు, 22 శివలింగాలకు మరియు ప్రస్తారత్రయ శ్రీచక్రాలకు అధివాసాలు చేశారు. మహర్షి వారి ఆధ్వర్యంలో 9 కుండాలలో శ్రీచక్ర దాతలచే హవనం మహర్షి నిత్యం చేసే శ్రీచక్ర మహా హవనం చేశారు. రాత్రి మహర్షి భక్తులనుద్దేశించి ఇంతవరకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 1022 శ్రీచక్రాలను రమణేశ్వరంలో ప్రతిష్ఠించడం చరిత్రలో సువర్ణాక్షరాలతో లభించదగిన అద్భుత అపూర్వ ఘట్టం అని తెలిపారు. దైవ సంకల్పం లేనిచో ఏ మానవుడూ లోక కళ్యాణ కారక సత్కార్యం చేయలేడు. శ్రీ బాలా త్రిపుర సుందరీ మహాదేవి నాకు స్ఫురింపచేసిన, ప్రేరణ కలిగించిన అద్భుత లోక కళ్యాణ కార్యమే ఈ 1022 శ్రీచక్రాల ప్రతిష్ఠ అని అన్నారు. ఇది నా గొప్పతనం కాదని అమ్మవారి ఆదేశమని, నన్ను నిమిత్తమాత్రునిగా చేసుకొని ఇంత ఘన కార్యాన్ని చేయించుకున్నదని ఇది నాకు దక్కిన అరుదైన గొప్ప గౌరవమని, తద్వారా నా శిష్యులకు లభించిన మహద్భాగ్యమని తెలిపారు. ఏది ఏమైనా 2024 దేవి నవరాత్రుల సందర్భంగా శ్రీచక్ర ప్రతిష్ఠలు రమణేశ్వరం మహా క్షేత్రంలో మరపు రాని ఒక మైలు రాయి వంటిదని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చివరగా లఘు పూజనం చేసి దీప ధూప నైవేద్యాలను సమర్పించి మహా హారతితో ఈ రోజు కార్యక్రమాలు సుసంపన్నమైనవి.ప్రతిరోజు దాతలకు, భక్తులకు నిత్యాన్నదాన సేవ అలనాటి ఋషుల కాలాన్ని తలపింప జేస్తున్నాయి. భక్తులు ఒకవైపు తమ జీవితంలో లభించిన శ్రీచక్ర ప్రతిష్ఠలను, మహర్షి వారు చేస్తున్న అన్నదాన సేవా నిరతిని ఏవో లోకాలలో విహరింప జేస్తున్నాయని వేనోళ్ళ పొగడుతున్నారు.

# ప్రభుత్వ అసైన్డ్ భూమిలో అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసిన మహేశ్వరం పోలీసులు

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 7 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 316 లోని ప్రభుత్వ అసైన్డ్ భూమిలో కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్వర్ణ కుమారి కి విశ్వసనీయ సమాచారం అందగా అదే సమాచారాన్ని ఆమె ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా పై అధికారుల సూచనల మేరకు ఆమె తన సిబ్బంది బాలకృష్ణ (ఆఫీస్ సబార్డినేట్), ప్రవీణ్ (రికార్డ్ అసిస్టెంట్) తో పాటు భూమి వద్దకు వెళ్లగా తుమ్మలూరు గ్రామంలోని సర్వే నం: 316 లో కొందరు వ్యక్తులు హిటాచీ (జేసీబీ 140) సహాయంతో టిప్పర్‌లలోకి అక్రమంగా మట్టిని లోడ్ చేస్తున్నట్లు గమనించారు. వెంటనే ఆమె తన సిబ్బందితో కలిసి వారిని ఆపి, మట్టి రవాణాకు సంబంధించిన అనుమతులు, పత్రాలు చూపాలని కోరినప్పటికీ వారు సరిగా స్పందించలేదు. తదుపరి విచారణలో వారి వివరాలను వెల్లడించారు

1) రాజమోని రమేష్ S/o యాదయ్య, వయస్సు: 44 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, Occ: రైతు, RR జిల్లా, మహేశ్వరం మండలం R/o తుమ్మలూరు గ్రామం, చ 9912438874 (భూ యజమాని),

2) జేతావత్ రవి S/o కిషన్, వయస్సు: 37 సంవత్సరాలు, CasteL ST-లంబాడి, Occ: డ్రైవర్, బాలాపూర్ మండలం R/o మామిడిపల్లి గ్రామం, RR జిల్లా, 9849092755,(టిప్పర్ యజమాని),

3) కాసుల వినోద్ కుమార్ రెడ్డి S/o ప్రవీణ్ రెడ్డి, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: రెడ్డి, Occ: డ్రైవర్, R/o కందుకూరు X రోడ్, 9848361818,(టిప్పర్ ఓనర్),

4) జనిగె ప్రశాంత్ యాదవ్ S/o నర్సింహ, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: యాదవ్, Occ: డ్రైవర్, R/o తుమ్మలూరు గ్రామం,చ9703424716(హిటాచీ ఓనర్),

5) ముఖేష్ R/o సరస్వతిగూడ గ్రామం కందుకూరు మండలం, RR జిల్లా,(హిటాచీ యజమాని),



6) కందుకూరు మండలానికి చెందిన కడారి నాగార్జున R/o లేమూర్ గ్రామం, RR జిల్లా (మట్టి కాంట్రాక్టర్) మరియు వారి వద్ద రెండు టిప్పర్లు ఉన్నాయి.

1) బ్ర. నం: AP-05-TX-9813(యజమాని రవి),

2) బ్ర. నం: TS-07-UN–3321(యజమాని వినోద్) రెండు హిటాచీలు.

పైన పేర్కొన్న నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్ ఐ పోలీసులను కోరగా సిఐ హెచ్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఎస్ ఐపి మధుసూదన్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి పై ఫిర్యాదులోని విషయాల ప్రకారం MMDAR చట్టం–1957లోని Cr.No: 347/2024, U/s 303(2) BNS & Sec.21(1) కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసారు

# మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## పేదవాడి ప్రభుత్వ ఇది.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:–కల్వకుర్తి నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నా పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ముందుగా కడ్తాల్ మండలంలో ఎమ్మార్వో కార్యాలయం ప్రారంభించడం జరిగింది. అక్కడి నుండి వెల్దండ మండలంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో గదుల నిర్మాణ శంకుస్థాపన చేశారు. కల్వకుర్తి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కోరిక మేరకు కల్వకుర్తి మండలంలో ఆర్డీవో కార్యాలయం మంజూరు చేస్తానని నేనే వచ్చి ప్రారంభిస్తానని రెవెన్యూ శాఖ మంత్రివర్యులు మాట్లాడారు. ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలు ఇప్పటికే 5 గ్యారెంటీలు పూర్తి చేశాము అని గుర్తు చేశాడు. సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబోతున్నాం. అంతేకాదు నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించారు.ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అయింది. ఇప్పటి వరకు సుమారు 61,000 ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. చివరిగా మీకు చెప్పబోతోంది ఒకటే ఆర్థికంగా ఈ రాష్ట్రము అప్పుల్లో ఉన్న అనేక ఒడిదుడుకులు ఉన్నా ఎన్ని కష్టాలు వచ్చిన ఈ ప్రభుత్వం పేదవాడి ప్రభుత్వమిది. పేదవాడు బాగోగుల కోసం పనిచేసే ప్రభుత్వమే భవిష్యత్తులో మీకు అండ దండలుగా ఉంటుందని మాట్లాడారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల సత్యం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, కౌన్సిలర్ బాలు నాయక్, సంతు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, అత్యాచారయత్నానికి పాల్పడిన కానిస్టేబుల్ జగన్ గౌడ్ పై మహిళా ఫిర్యాదు

### వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి మూడు రోజులు గడిచిన ఎలాంటి కేసు నమోదు చేయని వనస్థలిపురం పోలీసులు

### తమ బాధను వెల్లడించిన బాధితురాలు లత

### తమకు న్యాయం జరగకుంటే రాచకొండ సిపిని కలుస్తానని వెల్లడించిన బాధితురాలు



ఎల్బీనగర్,7 అక్టోబర్ : పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జగన్ గౌడ్ తన పట్ల సభ్యకరంగా వ్యవహరించి తనను అత్యాచారం యత్నానికి పాల్పడ్డాడని సాహెబ్ నగర్, గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీకి చెందిన బాధితురాలు కే. లత సోమవారం సాయంత్రం విలేకరుల ముందు తమ ఆవేదన వ్యక్తం చేసింది. ఇట్టి సమస్యపై వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఈనెల 4వ తేదీన ఫిర్యాదు చేసిన పోలీసులు ఎలాంటి కేసు నమోదు చేయక పోవడంతో పాటు తనకు న్యాయం చేయలేదని వెల్లడించింది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సాహెబ్ నగర్ బ్యాంకు కాలనీలో నివాసం ఉంటున్న తమ పక్కింటి వారు గత కొన్ని రోజుల క్రితం 100 నెంబర్ కు డయల్ చేశారని గుర్తుచేసింది. అదే సమయంలో పోలీసు వాహనంలో వచ్చిన కానిస్టేబుల్ జగన్ గౌడ్ తమ కుటుంబ సభ్యులకు పరిచయమయ్యాడని చెప్పింది. తమ కుటుంబ సభ్యులతో స్నేహంగా ఉంటూ తమ వద్ద బంగారం తో పాటు ఆరు లక్షల వరకు అప్పు తీసుకున్నాడని వెల్లడించింది. అట్టి డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగడంతో రెండు లక్షల 80 వేల రూపాయలు తమకు తిరిగి ఇచ్చాడని లతా వెల్లడించింది. మిగతా మూడు లక్షల ఇరవై వేలు ఎప్పుడు ఇస్తామని అడగడంతో తమపై కక్ష సాధించుకున్న జగన్ గౌడ్ నేను ఇప్పుడు డబ్బులు ఇవ్వలేను నీ దిక్కున్న చోట చెప్పుకో పో.. అని నన్ను బెదిరించాడని తెలిపింది. తాను పదేపదే అడగడంతో ఈనెల 4వ తేదీన కారులో జగన్ గౌడ్ తన ఇంటికి వచ్చి ఫోన్ చేసి బయటకు పిలిచి కారులో ఎక్కించుకొని నీకు డబ్బులు ఇస్తాను అని బలవంతంగా తీసుకెళ్లాడని చెప్పారు. మద్యం సేవించిన జగన్ గౌడ్ ఇంజాపూర్ ప్రాంతంలోని రహస్య ప్రదేశంలోకి తీసుకెళ్లి తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి తన బట్టలు చింపి తనను లతా ఆవేదన వ్యక్తం చేసింది. ఎట్టకేలకు అక్కడినుండి తప్పించుకొని 4 వ తేదీ న తమకు జరిగిన అన్యాయాన్ని ఫిర్యాదు చేసినట్లు లతా చెప్పింది.తాను ఫిర్యాదు చేసి మూడు రోజులు గడుస్తున్న పోలీసులు ఎలాంటి కేసును నమోదు చేయకపోవడంతో పాటు తనకు న్యాయం చేయలేదని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసింది. తనను అత్యాచారం చేయడానికి ప్రయత్నం చేసిన జగన్ గౌడ్ పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోకుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని వెల్లడించింది. కానిస్టేబుల్ జగన్ గౌడ్ నుండి తనకు ప్రాణహాని ఉందని, నిన్ను ఎప్పుడైనా అత్యాచారం చేస్తానని బెదిరిస్తున్నాడని తనకు పోలీస్ ఉన్నతాధికారులు న్యాయం చేయాలని లతా మొరపెట్టుకుంది.



# పల్లా శ్రీనివాస్‌కు ఆత్మీయ సత్కారం

## సింహాద్రి నాథుడి జ్ఞాపిక బహుకరణ

విశాఖపట్నం వార్త మిర్రర్ : ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీ వరహా లక్ష్మీ నృసింహస్వామి అత్యంత మహిమాన్వితులని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావు అన్నారు. సోమవారము సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు పల్లా శ్రీనివాస్ ను ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింహాద్రినాథుడు జ్ఞాపిక ప్రసాదాలను శ్రీనుబాబు పల్లాకు అందజేశారు. దేశంలోనే రెండు అవతారాల కలయిక సింహాచలం శ్రీ వరహాలక్ష్మీ నృసింహ స్వామి ప్రత్యేకత అని అంతటి మహిమ గల స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలు అందరి పైన ఉండాలని పల్లా శ్రీనివాస్ ఆకాంక్షించారు. అనంతరం జర్నలిస్టుల పెండింగ్ సమస్యలపై శ్రీను బాబు ఆయన వద్ద ప్రస్తావించారు. అందుకు పల్లా శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని చెప్పినట్లు గంట్ల శ్రీనుబాబు ఈ సందర్భంగా తెలిపారు.



# తెలంగాణను ఏం చేద్దాం అనుకుంటున్నావ్ స్వామి?: సీఎం రేవంత్‌పై కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తెలంగాణకు గుండెకాయ వంటి హైదరాబాద్‌ను కాపాడుకోవటం చేతకాక, సామాన్యులపైకి బుల్డోజర్స్ పంపి.. భయాన్ని సృష్టింస్తున్నారని మండిపడ్డారు. తీరా చూస్తే హైడ్రా హడావిడీతో రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయిందన్నారు. హైడ్రా కారణంగా రెండు నెలల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందని తెలిపారు. రిజిస్ట్రేషన్లు పడిపోయాయని, ఆదాయం తగ్గిపోయిందని కేటీఆర్ విమర్శించారు. కొత్తగా ఆదాయం సృష్టించకపోయినా ఫర్వాలేదుగానీ, ఉన్నది ఊడగొడుతున్నారని దుయ్యబట్టారు. సామాన్యులు కొనుగోలు, అమ్మకం లేనిది బూమ్ ఎట్లా వస్తది? ఆదాయం ఎట్లా పెరుగుతుందని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అసలేం చేద్దామనుకుంటున్నారంటూ ప్రశ్నించారు.

## దుర్గాదేవి వద్ద వీడీసీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం

వార్త మిర్రర్ మల్లాపూర్ అక్టోబర్ 07 :



మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా వి డి సి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద ప్రతిష్టించిన అమ్మవారు సోమవారం రోజున మహా చండి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు పురోహితులు ప్రవీణ్ శర్మ అమ్మవారి విశిష్టతను గ్రామస్తులకు వివరించారు అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు అన్న ప్రసాద కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లు సంతోష్ భవాని దీక్ష పరులు వీడిసి సభ్యులు గుయ్య శ్రీశైలమల్లేష్ ,ఇట్టడి సాగర్,తోట్ల శంకర్, కగు మల్లయ్య, మార్గం మారుతీ, నాసం రాజారెడ్డి, బుర్రీ పోషన్న, గుర్రపు శ్రీను, చెవుల రవి, ర్యాపని పాపయ్య, అంతడుపుల గంగాధర్, భూపెల్లి మహేందర్, పెండెం నాగరాజు, మిద్దె అంజయ్య, దొమ్మాటి స్వామి, సంకోజీ రాజేందర్, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు స్టేషన్ పరిధిలో అక్రమ ఆయుధాలు కలిగి ఉన్న కేసులో ఇద్దరు నిందితులకి

### - ఏడేళ్ళ కఠిన కారాగార శిక్ష మరియు 500 /రూపాయల జరిమానా



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ఆలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఆయుధాలను కలిగి ఉండి ఇతర వ్యక్తులను బెదిరించి డబ్బు వసూలు చేసే నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కిన సంఘటనకేసులో నిందితులు వనపాకుల రాంబాబు అలియాస్ ఆజాద్ ఈశ్వర్ %ం/శీ% పకీర్, వయస్సు: 35 సంవత్సరాలు ఓ సి సి: ఆటో డ్రైవర్, కులం: మాదిగ, వెంగళ్ రావు కాలనీ, కొత్త పాల్వంచ, ఖమ్మం జిల్లా, ఏ 2) పిట్టల శ్రీనివాస్ ఏ శ్రీను %ం/శీ% సోమయ్య, వయస్సు: 38 సంవత్సరాలు, కులం:ముదిరాజ్ మొహమూద్పట్నం గ్రామం కేసముద్రం మండలం, వరంగల్ జిల్లాకు ఏడేళ్ళ కఠిన కారాగార శిక్ష విధించడం జరిగింది. ఆలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో 25(1) ఆయుధాల నియంత్రణ చట్టం, ఆలేరు పి ఎస్ సి ఎస్ 41/2017 ప్రకారం భువనగిరిలోని అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఇద్దరు నిందితులను దోషులుగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితులకు ఏడేళ్ళ కఠిన కారాగార శిక్ష మరియు రూ 500/- జరిమానా విధించబడింది



## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

మిర్యాలగూడ అక్టోబర్ 7:- (వార్త మిర్రర్) ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతు వేదిక యందు నిర్వహించిన సంయుక్త సమావేశంలో స్థానిక ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ మండల వ్యవసాయ అధికారి డిసైదానాయక్ ఇరువురు పిఏసిఎస్ ఐకెపి సెంటర్ల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనల మీద సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎంపిడిఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నల్గొండ ఆదేశానుసారం దాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పన టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచాలన్నారు. తాగునీటి సదుపాయం రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను గురించి సన్నరకం ధాన్యం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు నిర్వహించాలని సూచించారు మండలంలోని అవంతిపురంలో రెండు, తుంగపాడు, తడకమల్ల రాయినిపాలెం, కాల్వపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు సమావేశంలో ఏపిఎం, సిసి, ఏఈఓలు షఫీ, రమేష్, బిందు, గోపి, ఆఫ్రిన్ పాల్గొన్నారు



## తుల్జా భవాని మాత దర్శనం జరగటం నిజంగా ఎంతో అదృష్టం... పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 7 : దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా జల్పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో తుల్జా భవాని మాత దేవాలయంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మ వారును , అదేవిధంగా యంగ్ ఇండియన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మ వారిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన కార్తీక్ రెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలతో వేద ఆశీర్వాదాలు అందచేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ దశరా శరన్నవరాత్రుల సమయంలో తుళజా భవానీ అమ్మవారి దివ్య దర్శనం జరగడం నిజంగా ఎంతో అదృష్టం అని, ప్రజలు అమ్మవారి దయవలన సుఖశాంతులతో సిరి సంపదలతో తల తూగాలని ప్రార్థించారని తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యువ నాయకులు కార్తీక్ రెడ్డి వెంట అమ్మ వారిని దర్శించుకున్న వారిలో జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, 19వ వార్డ్ కౌన్సిలర్ పల్లపు శంకర్ , మహిళా ఉపాధ్యక్షురాలు కర్నాటి పద్మ, 17వ వార్డు అధ్యక్షులు నాగేష్ ముదిరాజ్ , 18 అధ్యక్షులు గుండు నర్సింగ్ , 19 వ వార్డ్ అధ్యక్షులు మారుతి , వెంకటేశు తదితరులు మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్, అక్కేం రఘు యాదవ్ , గుమ్మడి కుమార్, అరుణ్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, శ్రీ. అక్కేం శ్రీనాద్,రాజు,కొంపల్లి జగదీష్, మహిళలు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యు జ్ఞానేందర్ 5 లక్షల రూపాయల విరాళంతో నిర్మించిన క్రీడా మైదానం ప్రారంభించిన - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## బయ్యు జ్ఞానేందర్ ను ఆదర్శంగా తీసుకుని యువత గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరిన బీర్ల ఐలయ్య



ఆలేరు, అక్టోబర్ 07 (వార్త ) : ఆలేరు మండలం లోని సాయిగూడెం పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షటిల్ ఆడారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సాయి గూడెం నందు 5 లక్షల రూపాయలతో నిర్మించిన క్రీడా ప్రాంగణాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాయి గూడెం గ్రామవాసి బయ్యు జ్ఞానేందర్, ఆలేరు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఐలయ్య ఆదేశాల మెరకై తాను పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తయారు చేయాలని లక్ష్యంతో 5 లక్షల రూపాయలతో చిన్న అడవి లాగ ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా ఆధునికరించి లైట్లు వివిధ క్రీడా ప్రాంగణాలను, షటిల్, వాలీబాల్, క్రికెట్ క్రీడా సామాగ్రిని అందించిన బయ్యు జ్ఞానేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు , బయ్యు జ్ఞానేందర్ ను ఆదర్శంగా తీసుకుని యువత గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. క్రీడా ప్రాంగణం కోసం 5 లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన బయ్యు జ్ఞానేందర్ మాట్లాడుతూ తాను జన్మించిన గ్రామానికి సేవ చేయాలనే ఆలోచనతో తన తండ్రి బయ్యు అంజయ్య స్మారకర్థం పాఠశాల ప్రాంగణాన్ని ఆధునికరించినట్టు తెలిపారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులు యువత ఈ క్రీడా స్థలాన్ని వినియోగించుకోవాలని కోరారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. క్రీడా ప్రాంగణ అభివృద్ధికి కృషిచేసిన బయ్యు జ్ఞానేందర్ ను, నెల రోజులలోపే ప్రాంగణాన్ని ఆధునికరించిన గ్రామ యువతను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఆలేరు ఎక్స్ ఎంపీపీ అశోక్, ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏజాజ్,ఆలేరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల తిరుపతిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొడ్డు కవిత,పాఠశాల ఉపాధ్యాయురాలు రాణి, పాల సెంటర్ అధ్యక్షులు ఊదరి రాములు,మైల శ్రీశైలం,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లమాస రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు గ్యార సురేష్, ప్రధాన కార్యదర్శి బొడ్డు మల్లేష్, కోశాధికారి రామోజు రమేష్, కార్యదర్శి గజ్జెల శేఖర్, జాయింట్ సెక్రెటరీ ఎండి మక్బూల్, వెంకటేష్ ఉపేందర్ లక్ష్మణ్ వెంకటేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భీమ గాని సాయిరాం, మల్లేష్ నాగరాజు శివ రాము సాగర్ వరప్రసాద్, చంటి సాగర్ కర్ణాకర్ అనిల్ డాన్స్ మాస్టర్ వేణు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

కల్వకుర్తి,ఊర్కొండ అక్టోబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన గంగాపురం ఈశ్వరయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. బిజేపి నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజేపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు,కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం రూ"5000 రూపాయలు గ్రామ బీజేపీ నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల యువ నాయకులు కొండం సురేష్,బక్క వెంకటేష్,పిట్టల నాగయ్య,ఆలకుంట దశరథం, నీరేటి అజేష్,కొప్పుల దశరథం,ధార రాములు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నక్షబాట మరియు శివాలయం భూములను కాపాడాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి

చండూర్ వార్త మిర్రర్ ప్రతినిధి

చండూర్ మండలం చామలపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 249లో గల నక్షబాట మరియు పురాతన శివాలయం కు సంబందించిన భూములను గ్రామానికి చెందిన కట్టేకోల రామేశ్వరరావు అనే వ్యక్తి ఆక్రమించి నక్షబాటకు అడ్డంగా గోడ నిర్మాణం చేసి గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. గతంలో 2016లో ఇలాగే నక్ష బాటకు అడ్డంగా గోడ నిర్మిస్తే అప్పట్లో గ్రామస్తులు అందరు కలిసి దానిని కూల్చి వేశారు. దానిపై 16 మంది పై కేసులు వేశాడు. మళ్ళీ ఇప్పుడు తిరిగి నక్ష బాటకు అడ్డంగా గోడ నిర్మాణం చేస్తున్నాడు. అంతేకాకుండా పురాతన కాలం నుండి వున్న శివాలయం కు సంబందించిన భూములను ఆక్రమించి అమ్ముకోవాలని చూస్తున్నాడని ఆయన బారి నుండి నక్ష బాటను మరియు శివాలయం భూములను కాపాడాలని చామలపల్లి గ్రామస్తులు ఈ రోజు కలెక్టరేట్ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి గారిని గ్రామస్తులు కలిసి విన్నవించారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

కల్వకుర్తి అక్టోబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎముక బాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబాన్ని పరమార్శించి, మృతురాలి కుమారులు దశరథం, భగవంతు లకు 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మృతురాలి కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,దేవాలయ చైర్మెన్ కొమ్మ గోని రవి గౌడ్ , మాజీ వార్డు మెంబర్లు బాల్ జంగయ్య, సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్,కుర్వ సంఘం అధ్యక్షుడు నాప బీరయ్య,నాయకులు డొక్కా జంగయ్య,ఎముక రాము, కుమ్మరి శ్రీరాములు,చిక్కొండ శ్రీశైలం,తాడెం ఆంజనేయులు, తోటపల్లి నరసింహ,మదన శ్రీను,రాచకొండ నరసింహ,కంటే చెన్నయ్య ,గుమ్మకొండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సంక్షేమానికి కృషి మున్సిపల్ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్

తుక్కుగూడ ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 7 : తుక్కుగూడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తామని చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తో కలిసి కార్మికులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కార్మికులకు తాము అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకట్ రామ్,కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్,బాకి విలాస్,సప్పిడి లావణ్య రాజు,జపాల భావన సుధాకర్,రాజమోని రాజు, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ అక్టోబర్ 7:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం లక్ష్మిపురం గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయం నూతన భవనాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్యాలయం అనేది గ్రామాల్లో దేవాలయం లాంటిదన్నారు. గ్రామ ప్రజలు ఎటువంటి సమస్య వచ్చిన మొదట సంప్రదించేది గ్రామ పంచాయితీ కార్యాలయం మాత్రమేనన్నారు. నాయకులు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ లక్ష్మి పురం గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ వారికి సమహరించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఎంపీఓ మాతంగి రమేష్, ఎఇ విజయలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, ఆవుల బక్కారెడ్డి, ఆవుల ప్రేమెందర్ రెడ్డి, కె.బసవయ్య గౌడ్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## దుర్గాదేవి మండపం వద్ద కుంకుమ పూజలు, అన్న ప్రసాద వితరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 7

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి మండపం వద్ద దుర్గాదేవి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహాచండ్ రూపంలో ఉన్న అమ్మవారి సన్నిధానంలో సుమారు 150 మంది మహిళా భక్తులచే కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అంగడి పరమేశ్వర్ మాట్లాడుతూ కుంకుమార్చన లో ఆ తల్లి ఆశీస్సులతో సౌభాగ్యము, సుఖ సౌఖ్యాలతో దేశం సస్యశ్యామలంగా ఉండాలని, పాడిపంటలతో సుఖ సంతోషాలు కల్పించాలని కోరుతూ మాతలు అమ్మవారి కుంకుమార్చనలో పాల్గొన్నారని అన్నారు. అనంతరం దుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దుర్గా ఉత్సవ కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినదించారు.రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భవాని సేన యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి మండపం వద్ద సోమవారం రోజున అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 7 : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో గల 13వ డివిజన్ సుల్తాన్ పూర్ టౌన్ షిప్ కాలనిలో బీటీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నేనావత్ బాలు నాయక్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈ వినీల్ గౌడ్, నాయకులు బొర్ర జగన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, కుమార్, పర్వేజ్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయిలో తెలంగాణ క్రీడాకారులు మెరుగైన ప్రతిభను కనబరచాలి అందెల

### - క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి - శ్రీరాములు అందెల

తుక్కుగూడ ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 7 : మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ 2024 చంపియన్షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై స్కేటింగ్ పోటీలను ప్రారంభించారు. అనంతరం స్కేటింగ్ లో పాల్గొన్న చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం అని ఈరోజు ఓడిపోయిన వారు రేపు మరింత బలంగా కోలుకోని విజేతలుగా నిలవాలని కోరారు. అలాగే తెలంగాణ క్రీడాకారులు జాతీయస్థాయిలో మెరుగైన ప్రతిభను కనబరిచాలని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారిని శ్రీరాములు మెడల్స్ తో సత్కరించారు. స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులందరికీ మరియు తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులందరికీ అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ శివ కుమార్ , స్థానిక కౌన్సిలర్లు రాజమౌని రాజు, జపాల సుధాకర్, బరిగల రాజు గౌడ్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందచేసిన కౌన్సిలర్ రవి నాయక్



తుక్కుగూడ ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 7 : తుక్కుగూడ మున్సిపాలిటీ ఎంప్లాయ్ ఈశ్వర్ అలియాస్ నాగేష్ కు ఆరు నెలల క్రితం హెల్త్ సమస్య రావడంతో తనకు హాస్పిటల్కు అతిగా ఖర్చులు అయిందని కౌన్సిలర్ రవి నాయక్ దృష్టికి తీసుకెళ్లడం తో కౌన్సిలర్ రవి నాయక్ స్పందించి తనకు వ్యక్తిగతంగా కొన్ని డబ్బులు సాయం చేస్తూ అలాగే ఆరోజు హాస్పిటల్స్ బిల్స్ అన్ని తీసుకొని తనకు సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేపించి ఆ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన 22000 రూపాయల చెక్కుని తన నివాసం దగ్గర ఈశ్వర్ కు అందజేశారు కౌన్సిలర్ రవి నాయక్ మాట్లాడుతూ తుక్కుగూడ మున్సిపాలిటీలో బీద మధ్యతరగతి కుటుంబాలకు ఎలాంటి సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకొస్తే మాజీ మినిస్టర్ ప్రస్తుత మహేశ్వరం కాంసెన్సీ ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి న వంతు సాయం చేయడానికి ఎప్పుడూ ముందుంటానని కౌన్సిలర్ రవి నాయక్ తెలియజేశారు



## క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎంపిఓ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 7

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 7పోటీలను రాయికల్ మండల ఎంపిఓ సుష్మ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ హరికృష్ణ. తాజా మాజా సర్పంచి జక్కుల చంద్రశేఖర్, గుర్రం మహేందర్, మంగళారపు లక్ష్మీనారాయణ, నూకల గంగాధర్, గుర్రం మల్లేశం, పీ.టీ.లు ప్రతాప్ దేవేందర్, విక్రమ్, రవిష్, సత్య క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను ఘనంగా సన్మానించిన ఓయూ ఉద్యోగ సంఘం నాయకులు ఖాజా మొయినుద్దీన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 7.... ఎమ్మెల్సీగా నియమితులైన ప్రొఫెసర్ కోదండరామ్ ను ఉస్మానియా యూనివర్సిటీ మాజీ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షులు, తుంతియా ఉపాధ్యక్షులు ఎండి ఖాజా మొయినుద్దీన్ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రొఫెసర్ కోదండరామ్ కు పుష్పగిచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రొఫెసర్ కుదండరాం ఆధ్వర్యంలో వివిధ యూనివర్సిటీ ల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి జాకీర్ నవాబ్,షేక్ బురాన్ తదితరులు పాల్గొన్నారు.

# రజక కులస్తులకు ఎస్సీ రిజర్వేషన్ పై అవగాహన కల్పించిన గోపి రజక

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### 10 లక్షల రజక బందు ఇవ్వాలి ? సి.అశోక్

### వార్డ్ మెంబర్ నర్సమ్మ ను శాలువాతో సన్మానించిన గోపి రజక



వికారాబాద్, అక్టోబర్07(వార్త మిర్రర్): వికారాబాద్ జిల్లా బొంరస్ పేట్ మండలం ఎంకేపల్లి లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి అశోక్, జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటయ్య , గ్రామ రజక సంఘం అధ్యక్షులు సుందరయ్య అధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మండల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అన్నారం సాయిలు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే రజకులకు18 రాష్ట్రాల్లో ఎస్సీలుగా ,11 రాష్ట్రాల్లో ఓబీసీలుగా ఉండటం చేత ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా విద్యా ఉద్యోగాల్లో వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే కులం ఒకే కులవృత్తి చేసే ధోబీలకు ఒకే రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమాటను నిలబెట్టుకొని రజకుల పట్ల చిత్తశుద్ధిని చాటుకొనేలా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు.లేని పక్షంలో రెండు రాష్ట్రాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి అశోక్ మాట్లాడుతూ రజకుల సంక్షేమం గురించి 2016 లో అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన ముఖ్యమంత్రి సాకారం చేసుకునే విధంగా రజక బంధు కింద వృత్తిదారునికి 10 లక్షలు ఇవ్వాలని కోరారు. మండల సమావేశంలో లక్ష్మి , లావణ్య, బాలమ్మ, మంజుల,నర్సిములు, లక్ష్మయ్య, వెంకటేష్, శ్రీను, సాయిలు రాజు తదితరులు పాల్గొన్నారు

# నిమ్న వర్గాల కన్యలకు పాద పూజ చేసిన కరినగర్ సమరసత కార్యకర్తలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 7 దుర్గాదేవి 9 రోజులు నవరాత్రులు సందర్భంగా మన హిందూ సంప్రదాయంలో ఈ నవరాత్రులలో కుమారి పూజా నిర్వహిస్తారు .. సామాజిక సమరసత ఆధ్వర్యంలో కరినగర్ జిల్లాలో బుడగ జంగాల కాలనీలో సంచార జాతులకు కుమారి పూజ చేయటం జరిగింది .. సృష్టికి సందేశం కుమారి పూజ!! కుమారి పూజ కోసం కన్యను ఎన్నుకోవడంలో జాతి, మతం, కుల భేదం లేదు. సిద్ధాంతపరంగా, ఏ కన్య అయినా కూడా దేవతగా భావించి పూజించవచ్చు. అలాగే నవరాత్రులలో తొమ్మిది రోజుల పూజకు తొమ్మది మంది అమ్మాయిలను, తొమ్మిది రూపాల్లో ఉన్న అమ్మవారికి ప్రతిరూపంగా పూజిస్తారు. ఆధ్యాత్మికంగా కుమారి పూజ భక్తులకు ఆశీర్వాదాలు ఇస్తుందని నమ్ముతారు. ఇది అన్ని ప్రమాదాలను తొలగించి శుభాలనిస్తుంది అని హిందువుల నమ్మకం. కుమారి పూజ యొక్క తాత్విక ఆధారం మహిళల విలువను స్థాపించటమే. సృష్టి, స్థిరత్వం మరియు విధ్వంసాన్ని నియంత్రించే శక్తుల ఆరంభాన్ని ఈ కుమారీ పూజ సూచిస్తుంది. ఈ సృష్టికి మూలం స్త్రీనే, స్త్రీ అంటే సత్వ తమో రజో గుణాల కలయిక యే అందుకే స్త్రీ ప్రకృతి స్వరూపంగా భావిస్తారు స్త్రీ ప్రాముఖ్యతను మన సమాజం కు నిరంతరం గుర్తు తెలియజేసే ఉద్దేశంతో కూడా ఈ కుమారి పూజను నిర్వహించుకుంటాము ప్రస్తుత కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దాడులలో ప్రతి వారు ఆయా స్త్రీలను లేదా చిన్న పిల్లలను దేవతా స్వరూపాలుగ చూస్తే ఎలాంటి దురాగతాలు జరగవని అనిపిస్తుంది. ప్రతి స్త్రీ, ప్రతి ఆడపిల్ల ఆ పరాశక్తితో సమానమే, ఆ పరాశక్తి స్వరూపమే అని చాటి చెప్పడం ఈ కుమారి పూజలో ఒక భాగమని చెప్పవచ్చు.ఈ కార్య క్రమం లో సమరసత కరినగర్ జిల్లా అధ్యక్షుడు రమేష్



రెడ్డి, ప్రభాకర్, సంతోష్ మహిళా విభాగం కన్వీనర్ వినోద, కో కన్వీనర్ రమా, సామజిక సమరసత రాష్ట్ర ధర్మాచార్య విభాగం కన్వీనర్ పి.రామారావు.సామాజిక సమరసత రాష్ట్ర మహిళా విభాగం సహ కన్వీనర్ సంధ్య పాల్గొన్నారు



## గ్రామపంచాయతీ కార్మికులకు ఏకరూప దుస్తులు పంపిణి చేసిన సంగేమ్ భాస్కర్ గౌడ్

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 7 : కోళ్ల పడకల్ గ్రామపంచాయతీ సపాయి కార్మికులు కరోనా సమయంలో తమ యొక్క ప్రాణాలు లెక్క చేయకుండా గ్రామానికి అనేక రకాలైనటువంటి సేవలు చేసి గ్రామ ప్రజలను కాపాడిన ఘనత గ్రామపంచాయతీ సపాయి కార్మికులకే దక్కుతుంది అదేవిధంగా వారి యొక్క సేవలను గుర్తించి సంగెం భాస్కర్ గౌడ్ తరపున సపాయి కార్మికులకు అందరికీ దసరా కానుకగా చీరలు మరియు డ్రెస్సులు వారికి పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సోలిపేట అనంతరెడ్డి, కో-ఆపరేటివ్ డైరెక్టర్ సత్యనారాయణ ,మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య, చేపంగి జంగయ్య, నందిగామ నరసింహ ,జాల కృష్ణ , సిఎచ్ జంగయ్య, జంగిల్ నరసింహ గౌడ్ ,కట్టెల రాజ్ శేఖర్ ,ఆవుల మాణిక్యం ,ఆవుల నరసింహ ,ఎన్ కృష్ణ, సిఎచ్ మల్లేష్ ,కడిగాళ్ల రాజు ప్రశాంత్ ,మాజీ వార్డు సభ్యులు రమేష్ ,గుడిసె ఆంజనేయులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మూసీ నది సుందరీ కరణ కాదు మూసి లో ప్రవహిస్తున్న నీటి కాలుష్య శుద్ధి కావాలి

### - యాదాద్రి జిల్లా బి ఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళన విషయం కూడా తప్పుడు ప్రచారం జరుగుతుందని అన్నారు మూసినది నీటిని శుద్ధి విషయాన్ని పక్కన వేసి సుందరీ కరణ కోసం ఎఫ్ ఫైల్ మరియు బఫర్ జోన్ ప్రస్తావనలు ముందుకు తెచ్చి హైడ్రానో మూసి నది పరివాహక ప్రదేశంలోకి రప్పిస్తున్నారన్నారు మా ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు హైదరాబాదులోని ముసి నది ఒడ్డు ప్రాంతంలోని సుందరీకరణ కు సంబంధం లేదని అన్నారు ఉమ్మడి నల్లగొండ రైతులకు కావాల్సింది ప్రవహిస్తున్న నీటి కాలుష్య శుద్ధి కావాలని అన్నారు ప్రభుత్వం ఇప్పటివరకు నీటి సిద్ది మీద గాని నీటి సిద్ధికి సంబంధించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారితో గాని మురుగునీటి పారుదల బోర్డు వారితో గాని సమాలోచన జరగలేదని అన్నారు మూసీ నది సుందరి కరణ కాదు మూసిల్లో ప్రవహిస్తున్న నీటి కాలుష్య శుద్ధి జరగాలని అన్నారు లేకపోతే ఈ జలాల కాలుష్యం వల్ల మనుషులు,పశుపక్షాదులు ,భూమి పంటలు ఇలా ప్రతి దానిలో రసాయన అవశేషాలు ఉండి పశువుల ఇచ్చే పాలు కలుషితం, పండే పంట కలుస్తామవుతుందని అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఉప సర్పంచ్ పి. పాండు గౌడ్

కల్వకుర్తి అక్టోబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎముక బాలమ్మ (80) గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై సోమవారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఉపసర్పంచ్ పి.పండు గౌడ్, మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య,మాజీ ఎంపిటిసి శోభ శేఖర్ రెడ్డి,వార్డు మెంబర్ జి.పాండురం గారెడ్డి తో కలిసి ఆమె నివాసంలోని భౌతిక కాయాన్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు మాజీ ఉప సర్పంచ్ పి పాండుగౌడ్ రూ"3000 రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. అనం తరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాప శివసేన, పాటపర్ల శేఖర్, ఎముక ఈదమయ్య,మొర శ్రీరాములు,నాప రమేష్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సోమవారం శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



ఎల్బీనగర్ 7 అక్టోబర్

వనస్థలిపురం, సచివాలయ నగర్ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తిరుమల తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా జరుగుతున్న వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకు న్నారు. సోమవారం ఉదయం మంగళ వాయిద్యాలు, సుప్ర భాత సేవ, సువర్ణ పుష్పార్చన , ఉత్సాహమూర్తులకు అభిషేకం, తిరువీధి ఉత్సవం, శ్రీవారి కళ్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పుర వీధులలో అశ్వ వాహనంపై స్వామి వారి తిరువీధి ఉత్సాహం, బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార శాస్త్రి చే ప్రవచనాలు, వేద పండితుల తో వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్ర మంలో ఆలయ కమిటీ గౌరవ చైర్మన్ రంగినేని వెంకట్రావు, ఆలయ కమిటీ చైర్మన్ కొలి శెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, కో చైర్మన్ కే ఎల్ గణపతి, వైస్ చైర్మన్ లు జగదీష్ కుమార్, బీవీ పాపారావు, కే. సత్తయ్య, కోశాధికారి శ్రీధర్, సహ కోశాధి కారి రామలక్ష్మి, జాయింట్ సెక్రటరీ పి.శ్యామల, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. సాంబశివ రావు,కార్యవర్గ సభ్యులు పి సునీల్ కుమార్ గౌడ్,వెంకటేశ్వరరావు, టీవీ రమేష్ బాబు,అశోక్ కుమార్, సలహాదారులు యు. సూర్యనారాయణ, ఎస్.లక్ష్మీనారాయణ, ఈ.చంద్రశేఖర్ రెడ్డి, ఏం. జయ సూర్య, యు అనూప్ కుమార్ ల పర్యవేక్షణలో భక్తుల సౌకర్యార్థం చక్కటి ఏర్పాట్లను చేశారు.



## రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

శంకర్‌పల్లి: అక్టోబర్ 07: (వార్త మిర్రర్): రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్ గా ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఇటీవల నియమితులయ్యారు. శంకర్‌పల్లి మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఆయనను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, పూల బోకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి ప్రజల మన్ననలు పొందుతూ వాళ్లకు సహాయ పడుకుంటూ ప్రభుత్వం పరంగా ఏ సహాయమైనా చేయడానికి తాను కృషి చేస్తానని తెలిపారు. ఆయనను కలిసిన వారిలో మండల సొసైటీ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాశెట్టి మోహన్, గోవర్ధన్ రెడ్డి, రవీందర్ ఉన్నారు.



## గృహ ప్రవేశానికి హాజరైన చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం

శంకర్‌పల్లి అక్టోబర్ 07 : (వార్త మిర్రర్)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి ఎనిమిదవ వార్డు ఫతేపూర్ లో బిజెపి నాయకుడు శంకర్ గృహప్రవేశానికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ స్వామి వ్రత పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఇంటి యజమాని శంకర్, మాజీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, జంగయ్య పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## సిపిఎం నల్లగొండ పట్టణ కార్యదర్శి ఎండి సలీం





నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...నల్లగొండ పట్టణ శివారు ప్రాంతాల్లో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎండి సలీం అన్నారు ఆదివారం రాత్రి 18,19 వార్డుల సిపిఎం శాఖా మహాసభ అమూల్య కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ గతంలో వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అస్తవ్యస్తంగా తయారైందని అన్నారు. కొత్తగా శివారు ప్రాంతాల కు వేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా నిత్యం అధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం గుంతలు తవ్వి సరిగా పూడ్చకపోవడంతో వాహనదారులు పడిపోతున్నారని అన్నారు. గుంతలు పూడ్చి ,పగలగొట్టిన చోట సిసి రోడ్లు తిరిగివేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలు పట్టణంలో ప్రతిరోజు వచ్చే విధంగా తగిన ఏర్పాట్లు మున్సిపల్ పాలకవర్గం చేపట్టాలని అన్నారు. పట్టణంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని వాటి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.మహాసభ ప్రారంభానికి ముందు సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు అనంతరామ శర్మ ,రాసమల్ల రామచంద్రం తదితరులకు సంతాపం వ్యక్తం చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 18,19 వార్డుల సిపిఎం శాఖ కార్యదర్శిగా కోట్ల అశోక్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా వీరబోయిన పంచలింగం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెం పల్లి సత్తయ్య, శాఖ సభ్యులు కందుల అశోక్, దేవరంపల్లి రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నకెరీకంటి సుందరయ్య, శ్యాంసుందర్, నేరటి జానయ్య, కొండేటి అంజయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం (టిడిఎఫ్) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



శంకర్‌పల్లి: అక్టోబర్ 07: (వార్త మిర్రర్): తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం (టిడిఎఫ్) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు శంకర్‌పల్లి మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామ శివారులో వనిత చేయూత మహిళ విభాగం సౌజన్యంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి స్పోక్స్ పర్సన్ భవాని రెడ్డి హాజరై బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. మోకిలలోని మహిళలు అధిక సంఖ్యలో హాజరై బతుకమ్మ, దాండియా కార్యక్రమంలో నృత్యాలు చేశారు. బెస్ట్ ట్రెడిషనల్ బతుకమ్మ చేసిన మహిళకు మొదటి బహుమతి, మోస్ట్ క్రియేటివ్ బతుకమ్మ చేసిన మహిళకు రెండవ బహుమతి, బతుకమ్మ బుట్ట బొమ్మగా రెడీ అయిన మహిళకు మూడవ బహుమతిగా టిడిఎఫ్ ప్రకటించి వారికి మొక్కలను ప్రధానం చేశారు. అనంతరం టిడిఎఫ్ ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలలో బతుకమ్మ పండుగను నిర్వహించడం తెలంగాణకు గర్వ కారణమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగ విశ్వవ్యాపితం అయిందన్నారు. 9 రోజుల పాటు బతుకమ్మకు ప్రతి రోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. సుభిషి చైర్మన్ సతీమణి వాణి తిమ్మయ్య గారి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుకబంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికిచాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందని ఆమె తెలియజేశారు. నిజామాబాద్ జానపద బృందం వారిచే ఆలపించిన పాటలు అందరినీ ఉత్సాహపరిచాయి. బతుకమ్మ కార్యక్రమానికి శారద శారీస్, సుభిషి, విజేత సూపర్ మార్కెట్, నిఖిల కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలప్మెంట్, ప్రాజన క్రియేషన్స్, రుచికరం, క్రిస్టల్ స్ప్రింగ్స్ వాటర్ వంటి వారు స్పాన్సర్ చేశారు. బతుకమ్మ సంబరాలకు స్పాన్సర్ చేసిన వారిని వాణి వేణుగోపాల్ రెడ్డి అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వాణి తిమ్మయ్య గారి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదవశాత్తు సాగర్ ఎడమ కాలువలో పడి మృతి చెందిన అంగన్వాడి టీచర్ అనుష కు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ వినతిపత్రం



మిర్యాలగూడ అక్టోబర్ 7:- (వార్త మిర్రర్) వేములపల్లి మండలం రావువారిగూడెం అంగన్వాడి టీచర్ టీ.అనుష ప్రమాదవశాత్తూ నాగార్జునసాగర్ ఎడమ కాలువలో పడి మృతి చెందినదని ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు ఎఐటీయుసి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఎఐటీయుసి నాయకులు మాట్లాడుతూ రావువారి గూడెం అంగన్వాడీ టీచర్ టి.అనుష కామేపల్లిలో అంగన్వాడి సెంటర్ కు ఇన్చార్జిగా పనిచేస్తూ విధులు నిర్వహిస్తూ తిరిగి వస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో పడి చనిపోయినదని వారన్నారు. ఆమెకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నదన్నారు. రావువారిగూడెం అంగన్వాడి కేంద్రంలో టీచర్గా విధులు నిర్వహిస్తూ సిడిపిఓ దామచర్ల ఆదేశానుసారంగా కామేపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అదనంగా బాధ్యతలు నిర్వహిస్తున్నదని, విధి నిర్వహణలో భాగంగా ఈనెల 5న అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించి తిరిగి రావులవారిగూడెం వస్తున్న సందర్భంగా ప్రమాదవశాత్తు సాగర్ కాల్వలో పడి కొట్టుకుపోయి చనిపోయినది. ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని వారన్నారు. ఆమె కుమారుడు, కూతురుకి ప్రభుత్వం బాధ్యతలు వహించి వారి చదువులకయ్యే ఖర్చునీ ప్రభుత్వమే భరించాలని వారన్నారు. అదేవిధంగా ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారన్నారు. ఆమె మీద ఆధారపడి కుటుంబనడిచేదని నేడు ఆ కుటుంబం దిక్కు తోచని పరిస్థితిలో ఉందని వారన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం 20 లక్షల రూపాయలు నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం ఇవ్వాలని వారన్నారు కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లు గౌతంరెడ్డి సిఐటియు అంగన్వాడి టీచర్స్, వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బొందు పార్వతి, ఇంద్రపల్లి సైదమ్మ, సహాయ కార్యదర్శి టీ.అరుణ, కోదాధికారి రాదాబాయి, ధనలక్ష్మి, మాధవి, అలివేలు, లక్ష్మీ, లలిత, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఎఐటీయుసి డివిజన్ కార్యదర్శి ఎండీ. సయీద్, ఎఐటీయుసి అంగన్వాడి టీచర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బైరెడ్డి రాణి, సబిత, భవానీ, సక్కు వనజ, వజ్రమ్మ పాల్గొన్నారు



## సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో 9 దరఖాస్తులు స్వత్వారం పరిష్కరించాలని అధికారులను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ, అక్టోబర్ 7:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణిలో సుమారు 9 దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులు సంబంధిత శాఖల అధికారులకు వెంటనే అందజేసినట్లు ఆయన తెలిపారు. వాటిని సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కు ఒకటి, మిర్యాలగూడ తహసీల్దార్ కు 4, జిల్లా మత్స్య శాఖకు 2, మండల పరిషత్ వేములపల్లి కు 1, తహసీల్దార్ తిరుమలగిరి సాగర్ కు 1 లకు అందజేశారు. ప్రజావాణిలో డిఏఓ శ్రీనివాసశర్మ, తహసీల్దార్ ఎన్.హరిబాబు, వ్యవసాయ శాఖ ఏడీఏ బి. దేవ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎఎస్పిడబ్లుఓ వెంకటకృష్ణ, ఐసీడిఎస్ సూపర్ వైజర్ పద్మ, మిషన్ భగీరథ డిఇఇ ఎండీ.అన్వర్, పోలీస్, ఎక్సయిజ్ అధికారులు పాల్గొన్నారు.



## నిర్మల మహిళా పరపతి సంఘం ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 7....సికింద్రాబాద్ అల్వాల్ సుభాష్ నగర్ మహంకాళి గుడి గ్రౌండ్లో బతుకమ్మ నవరాత్రులు సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మహిళలు పాల్గొన్న వారందరికీ నిర్మల మహిళా పరపతి సంఘం వారు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నిర్మల మహిళా పరపతి సంఘం ఆధ్వర్యంలో, నవయుగ యూత్ అసోసియేషన్ సుభాష్ నగర్ వారు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల మహిళా పరపతి సంఘం ఫౌండర్ నిర్మల మహేష్,ట్రెజరర్ దేవేందర్ రెడ్డి సలహాదారులు పి. ఎన్. మూర్తి, కవి విశ్లేషకులు, నవయుగ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వంశీ , డి.ఎన్.ఎమ్. ట్రస్ట్ ట్రెజరర్ శేషారెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదు కీలకం - శ్రీరాములు అందెల

### - ప్రజలు కాంగ్రెస్ మరియు బి.ఆర్.ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరు



రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి ) అక్టోబర్ 7 :.మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ గ్రామంలో బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై ప్రజల నుండి సభ్యత్వాలను సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికలకు సభ్యత్వ నమోదు చాలా కీలకమని, ప్రజలు కాంగ్రెస్ మరియు బి ఆర్ ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని, కావున అన్ని వర్గాల నుండి సభ్యత్వాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి , కార్పొరేషన్ సభ్యత్వ నమోదు కన్వీనర్ నడికుడ యాదగిరి రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి , బిజెపి సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి రేసు నర్సింహారెడ్డి, బెల్దే రాజు, కార్పొరేషన్ ఉపాధ్యక్షులు చిత్రం శ్రీనివాస్, కందికంటి శ్రీనివాస్ గౌడ్, సాయి సంతోష్, సతీష్ నంద, బంగారు సాహిల్ శరత్ చంద్ర, మల్లేష్, ప్రవీణ్ గౌడ్, మహేందర్, శివ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



## వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

మందమర్రి అక్టోబర్ 7: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలం లోని వరి పొలాలను మండల వ్యవసాయ అధికారులు పరిశీలించారు. సోమవారం మండలంలోని నార్లపూర్ గ్రామంలోని వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి.పరిశీలించారు. వరి పంట పిలక దశ నుండి పొట్ట దశలో ఉందని, వరి పంటలో సుడి దోమ,బ్యాక్టీరియా,ఆకు ఎండు తెగులు అధికంగా ఉన్నట్లు గుర్తించి, బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణ కు యూరియా వాడకాన్ని తగ్గించాలని, అలాగే కాపర్ హైడ్రాక్సిడ్ 400 గ్రాం ప్లాంటామైసీన్ 100 గ్రా ఒక ఎకరాకు 200 లీ నీటిలో కలిపి పిచికారి చేయాలని,సుడి దోమ నివారణకు పొలం మడి లోని నీటిని తొలగించి ఆరబెట్టి డైనోటుఫురాను 100 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి,కనకరాజు గ్రామ రైతులు అరికటి రవీందర్, సాయి, రాజన్న లు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ లేకుండా టీచర్ పోస్టులను భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే.

**-రేవంత్ రెడ్డి మోసాన్ని నిరసిస్తూ ఈ నెల 9న రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు.**

**-ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ మాదిగ.**



శంకర్ పల్లి అక్టోబర్ 07(వార్త మిర్రర్ ):సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి 11062 టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మిక ద్రోహం చేయడమే అవుతుందని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. సోమవారం పత్రిక సమావేశంలో కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ " మాదిగల పట్ల రేవంత్ రెడ్డి వైఖరి నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించినట్లు ఉందని అన్నారు. త్యాగాలు చేసి ముప్పై ఏళ్ళ పోరాటం ద్వారా సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే ఆ ఫలాలు మాదిగలకు అందకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేయడం దారుణమని అన్నారు. మాల నాయకుల బ్లాక్ మెయిల్ కు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని అన్నారు. ఇంత అత్యవసరంగా టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ లోని మాల నాయకుల ఒత్తిడి మేరకు ఎస్సీ టీచర్ పోస్టులన్ని మాలలకు దోచిపెట్టడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని అన్నారు. దీనికి భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ఎదుర్కోవడానికి మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని అన్నారు. రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఈ నెల 9 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద నుండి కలెక్టర్ కార్యాలయాల వరకు నల్ల జెండాలతో భారీ ప్రదర్శనలులో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాల్లో నిరుద్యోగులు, విద్యావంతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# ఓయూ చీఫ్ గార్డెన్ కార్యాలయం ఆవరణలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 7... ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ కార్యాలయం ఎదుట బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పలువురు మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు బతుకమ్మ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ఓయూ చీఫ్ వార్డెన్ కొర్రేముల శ్రీనివాస్ సిబ్బంది బతుకమ్మ అడారు.



## అమెరికా టెక్సాస్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ లక్కరాజు నిర్మల

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 7 ... ఇటీవల అమెరికా పర్యటనలో భాగంగా టెక్సాస్ కు వెళ్లిన అవాకేర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ లక్కరాజు నిర్మలకు ఆత్మీయ అభిమానం లభించింది. ఈ సందర్భంగా టెక్సాస్ లో నివసిస్తున్న పలువురు తెలుగు మహిళలు ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథులుగా హాజరై బతుకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక పండుగ బతుకమ్మ గురించి వారికి అవగాహన కల్పించారు. అమెరికా టెక్సాస్ లోని సెలీనాలో ఉన్న డాక్టర్ లక్కరాజు నిర్మల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్కరాజు నిర్మల మాట్లాడుతూ దసరా బతుకమ్మ పండుగలను ఘనంగా అమెరికాలో ఉన్న భారతీయులందరూ సంప్రదాయాలను కాపాడాలని మన సంస్కృతిని రేపటి తరానికి తెలపాలని ఆటపాటలతో సంతోషంగా బతుకమ్మలాడారు.




## దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జమున మాధవ రెడ్డి

### - నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే లు బాలు నాయక్, జై వీర్ రెడ్డి

దేవరకొండ అక్టోబర్ 07 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణ పరిధిలోని సాయి శివ గార్డెన్ లో నిర్వహించిన దేవరకొండ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆర్ అండ్ బీ శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.మార్కెట్ కమిటీ చైర్మన్ గా నాయిని జమున మాధవ రెడ్డి,వైస్ చైర్మన్ గా తగుళ్ళ సర్వయ్య తో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కష్టకాలంలో కూడా పార్టీలు మారని వారిని గుర్తించి వారికి అవకాశాలు కల్పించడం జరిగిందని, యువకుడైన నాయిని జమున మాధవ రెడ్డి ని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ప్రజా సమస్యలు తీరుస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశాడని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన రీతిలో గౌరవం లభిస్తుందన్నారు. మార్కెట్ పరిధిలోని పలు మండలాల పార్టీ నాయకులకు డైరెక్టర్లుగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు.నూతన మార్కెట్ పాలకవర్గ సభ్యులు రైతుల కోసం కృషి చేయాలని, ప్రభుత్వం నుండి మార్కెట్ కమిటీకి నిధులు మంజూరు చేయించే బాధ్యతతనదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

**- ఎంసిపిఐయు**

మిర్యాలగూడ అక్టోబర్ 7:-( వార్త మిర్రర్) వామపక్ష పార్టీల పిలుపుమేరకు ఎంసిపిఐయు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపాలని అనేక దేశాలలో పాలస్తీనకు అనుకూలంగా సోమవారం సంఘీభావం తెలిపారు. స్థానిక సాగర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టయ్య, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, ఎంసిపిఐయు సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ అమెరికా దేశం ఆయుధాల సరఫరాను ఇజ్రాయిల్ కు ఆపాలని పాలస్తీన ప్రజల మీద ఇజ్రాయిల్ దాడులను నిలిపివేయాలని పాలస్తీన ప్రజలపై అణచి వేత నుండి ఐక్య రాజ్య సమితి కల్పించుకొని విముక్తిని కల్పించాలని అన్నారు ప్రపంచ దేశాలలో పాలసీన ప్రజలకు అనుకూలంగా సంఘీభావం తెలుపుతూ ఇజ్రాయిల్ కు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శనలు కూడా ప్రజలు జరుపుతున్నారు అన్నారు 2023 అక్టోబర్ 7 నుంచి యుద్ధం ప్రారంభమైన నుండి నేటి వరకు వేలాదిమంది పాలస్తిన ప్రజలు మరణించారని అన్నారు లక్షలాదిమంది నివాసాలు కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రపంచమంతా యుద్ధం వద్దు శాంతి కావాలని కోరుకుంటే అమెరికా తన స్వార్థం కోసం తన ఆయుధాలను అమ్ముకోవడం కోసం, తమ చెప్పుచేతల్లో పెట్టుకోవడానికి ఆయుధాలను సరఫరా చేస్తూ ప్రపంచ మానవాళి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు వెంటనే ఇజ్రాయిల్ యుద్ధం ఆపి పాలస్తీనా ప్రజలకు విముక్తిని కలిగించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు కిరణ్ ఇమ్మానియేల్ భారత్ వినయ్ రాజయ్య హరీష్ మురళి సందీప్ పాల్గొన్నారు

# నిబంధనలు పాటించని మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలి



మందమర్రి అక్టోబర్ 7: వార్త మిర్రర్ ప్రతినిధి బెల్లంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మండలాలలో మద్యం దుకాణాల యజమానులు నిబంధనలను విరుద్ధంగా మద్యం దుకాణంలో అమ్మకాలు జరుపుతున్న మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ బీఎస్పి జిల్లా అధ్యక్షులు కట్ట పవన్ కుమార్, చెన్నూర్ నియోజకవర్గం అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ లు కోరారు. ఈ మేరకు సోమవారం బెల్లంపల్లి ఎక్సైజ్ సిఐకి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఉన్న మద్యం దుకాణాలకు పర్మిట్ గదులు కేటాయించినప్పటికీ పర్మిట్ దుకాణాల్లో అమ్మాల్సిన వస్తువులను మద్యం దుకాణాలలో అమ్ముతూ నిబంధనలకు నీళ్లు వదులుతున్నారని వారు ఆరోపించారు. మద్యం దుకాణాలలో వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకెట్స్ గ్లాసులు కూల్ డ్రింక్స్ అమ్మకాలు నిషేధించినప్పటికీ మద్యం దుకాణాల యజమానులు ఇవేమీ పట్టించుకోకుండా నిబంధనలు విరుద్ధంగా మద్యం దుకాణాల్లో గ్లాసులు, నీరు, కూల్ డ్రింక్స్ వంటివి యదేచ్ఛగా అమ్మకాలు చేస్తూ నిబంధనలకు తూట్లు పోడుస్తున్నారని వారు మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు సిఐని కోరారు. లేకుంటే బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.



# నాదర్ గుల్ లో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న.. పారిజాత నర్సింహారెడ్డి

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 7 :..మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ నాదర్ గుల్ లో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రత్యేక పూజల నిర్వహించారు అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, నాయకులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, సుభాన్ యాదవ్, బంగారి అశోక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

**-కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి.**

మందమర్రి అక్టోబర్7: వార్త మిర్రర్ ప్రతినిధి

చెన్నూర్ మాజి ఎమ్మెల్యే బాల్కసుమన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మంద తిరుమల్ రెడ్డి హితవు పలికారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న వివేక్ వెంకటస్వామి పై అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజల తరిమికొడతారని ఆయన పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలు బాల్క సుమన్ నియోజకవర్గంలో చేసింది ఏమీ లేదని హంగు ఆర్భాటం తప్ప ప్రజలకు ఉపయోగపడే పని ఏమీ చేయలేదని మండిపడ్డారు. నియోజకవర్గంలో ఏదో ఒకచోట ఉదయం వాకింగ్ పేరుతో ఎమ్మెల్యే వివేక్ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడని అది చూసి బాల్క సుమన్ ఎవరోవ లేక పోతున్నాడని అన్నారు. నియోజకవర్గంలోని చెన్నూరు నుండి ఇసుక మాఫియా పేరుతో హైదరాబాద్కు వేలాది లారీలను పంపించి వేలకోట్ల రూపాయలు దండకున్న ఘనత నీది అని మండిపడ్డారు. చెన్నూరు ప్రజలు ఛీ కొట్టిన నీకు ఇంకా బుద్ధి రాలేదని, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో టిఆర్ఎస్ కనుమరుగు అవుతుందన్నారు. కార్యకర్తలను నాయకులను బెదిరిస్తూ ఐదేళ్ల పాలన సాగించారని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కదలి శ్రీనివాస్ రావు, నామిని ముత్తయ్య, జమల్ పూరి నర్సోజి, రాచర్ల గణేష్, శంకర్, రాయబారపు కిరణ్ , రాము, చిప్పకుర్తి శశిధర్, బి కృష్ణ, ఆడపు వేణు, సంపత్, కూకట్ల తిరుపతి, వేణుగోపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మహ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

దేవరకొండ అక్టోబర్ 07 వార్త మిర్రర్

మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వాక్యాలను చేస్తే సహించబోమని, నర్సింగ్ ఆనంద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం దేవరకొండ జామియాతుల్ ఉలేమా, దేవరకొండ యావత్తు ముస్లింల ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహులు కు ఫిర్యాదు చేశారు. ఉత్తర్ ప్రదేశ్ గజియాబాద్ కు చెందిన నర్సింగ్ ఆనంద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ముస్లిం లోకం ఖండిస్తూన్నమన్నారు. ప్రవక్త పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, పట్టణంలోని మక్కా మసీదు నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. పలు ముఫ్తిలు, ఉలేమాలు, యువత, ముస్లింలందరు కలిసి తమ నిరసనలు తెలిపారు. అనంతరం ముఫ్తి జావీద్ హుస్సేన్ ఖాస్మీ, సయ్యద్ అజిమోద్దీన్ మాట్లాడుతూ ఉత్తర్ ప్రదేశ్ లోని గజియాబాద్ లో ఉన్న నర్సింగ్ ఆనంద్ అనే పూజరి ముస్లింలకు ప్రియమైనటువంటి మహమ్మద్ ప్రవక్త గురించి అవమానకర, తప్పుడు వ్యాఖ్యలు ముస్లిం మైనారిటీల మనస్సులను గాయపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. దీనివల్ల శాంతి యుత వాతావరణంలో మత విద్వేషాలు జరిగే ప్రమాదం ఉన్నదని తెలిపారు. మొహమ్మద్ ప్రవక్త పై చేసిన అనుచిత వాక్యాలకు గాను బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడే తీరు పద్ధతులు మార్చుకొని దేశంలో ఉన్న వారంతా కలిసిమెలిసి ఉండే విధంగా చూసే మహారాజ్ లే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకర మన్నారు. ఆయన మాటల్లోనే అశాంతి స్పష్టంగా కనబడుతుందని అన్నారు. అలాంటి వ్యక్తిపై చట్టరీత్యా



చర్యలు తీసుకోని మరొకరు ఇలా చేయకుండా కఠిన చర్యలు చేపట్టాలని మీడియా మరియు పోలీసుల ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ముఫ్తి జావిద్ హుస్సేన్ ఖాస్మి, సయ్యద్ అజీమోద్దీన్, ముఫ్తి రిజ్వాన్, యండి ఇలియస్ పటేల్, ఫారూఖ్ మౌలానా, నజీర్ మౌలానా, ఖాజా మోహినొద్దీన్, అన్సారీ కలీమ్, సాలర్ ఖదీర్, సలీమ్, ఫయాజ్, అఫ్రోజ్, జాఫర్ ఖాన్, షబ్బీర్ , అలీమొద్దీన్ మౌలానా, షాదాబ్, ఉమర్ మౌలానా, హాఫిజ్ థౌఫిక్, సయ్యద్ దస్తగిర్, దాదాపు వెయ్యి మంది ముస్లింలు పాల్గొన్నారు.

# ఇందిరా ఫెలో శక్తి అభియాన్ పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు బాలునాయక్, జై వీర్ రెడ్డి**

దేవరకొండ అక్టోబర్ 07 వార్త మిర్రర్ :మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నాడు దేవరకొండ లో ఓ కార్యక్రమానికి హాజరైన వారు ఇందిరా ఫెలో కొర్ర గౌతమి ఆధ్వర్యంలో రూపొందించిన శక్తి అభియాన్ పోస్టర్లను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి నూతన దేవరకొండ మార్కెట్ చైర్మన్ నాయిని జామున లతో ఆవిష్కరించారు.. ఈకార్యక్రమం చేపడుతున్న ఇందిరా ఫెలో సభ్యులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభినందించారు. మహిళా శక్తి అభియాన్ వారికి సాధికారత కల్పిస్తుందని, 2023 అక్టోబర్ 14న రాహుల్ గాంధీ తొలిసారిగా ప్రారంభించారని, ఈ ఏడాది సెప్టెంబర్ 29న ఆయన తిరిగి ప్రారంభించారని రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ దేవేంద్ర యాదవ్ అన్నారు. మహిళలను రాజకీయాల్లోకి తీసుకురావడమే కాకుండా ప్రతి రంగంలో తమదైన ముద్ర వేసేలా నాయకత్వ పాత్రలు పోషించేలా శిక్షణ ఇప్పించడమే ఈ కార్యక్రమం ముఖ్యాంశమని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సతీమణి జ్యోతి ప్రసన్న




మాజీ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి మల్లెపల్లి మండల కంటెస్టెడ్ జడ్పీటీసీ ఫర్విన్ బేగం నజ్మా బేగం తదితరులు ఉన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ అక్టోబర్ 7:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో శాంతినగర్ లో గల కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి 20వ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తూ భక్తులను అలరిస్తున్నారు. అన్నపూర్ణ అలంకరణలో అమ్మవారి సన్నిధిలో మహోన్నత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 3000 మంది భక్తులకు అభ్యాస్ టెక్నో స్కూల్స్ అధినేత వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత దంపతులు అన్నదాన వితరణ చేయడం జరిగింది అలాగే కార్యక్రమానికి విచ్చేసిన మహిళా భక్తులందరికీ అమ్మవారి కుంకుమ గాజులు అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వార్డు కౌన్సిలర్ పొదిల వెంకన్న, కౌన్సిలర్ ఖాదర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. 20 సంవత్సరాలుగా ఇంతటి ఉత్సవాల నిర్వహిస్తున్న కమిటీనీ అభినందించారు. అన్నదానం అందించిన దాతలు వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత దంపతులను, భవాని స్వాములందరికీ నిత్యాన దానం అందిస్తున్న గోపాలకృష్ణ లక్ష్మీదంపతులను దేవాలయ అధ్యక్షులు కోమ్మన పట్టాభిరామ్, కమిటీ వారు శాలువాతో సత్కరించి అభినందనలను తెలిఫారు. రాత్రి అమ్మవారి సంబరము అగ్నిగుండములు ఏర్పాటు చేశారు. భవాని మాలధరించిన రెండు వందల మంది భక్తులు అగ్నిగుండంలో నడిచి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. మాలధారణ స్వాములే కాకుండా మామూలు భక్తులు కూడా అగ్నిగుండంలో నడిచి ఆ భక్తి పార వశ్యాన్ని



ప్రదర్శించారు. కార్యక్రమంలో వనమాల యాదగిరి అభిమాల నరసయ్య, వెంకటేశ్వర్లు గౌడ్, మల్లయ్య, శ్రీను, భాస్కర్, సుజాత, ప్రేమలత, లక్ష్మి, పద్మ, నలినిలు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**కళాశాల విద్యార్థులతో బతుకమ్మ ఆడి పాడిన క్లబ్ సభ్యులు**

**సాంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ**

**లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి**

దేవరకొండ అక్టోబర్ 07 వార్త మిర్రర్ :తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతకమ్మ అని ఆశ్వీయుజ శుద్ధ అమవాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజులపాటు దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి అని లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి అన్నారు. దేవరకొండ పట్టణంలో సోమవారం నాడు నేను లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సంబరాల్లో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సభ్యులు, కళాశాల విద్యార్థులు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మను ప్రత్యేక అలంకారాలతో సుందరంగా ముస్తాబు చేశారు. కళాశాలలో విద్యార్థులు అలంకరించిన బతుకమ్మలకు సహస్ర క్లబ్ వారు వారికి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ విజేతలుగా విద్యార్థినిలు నిలిచారు. అనంతరం సహస్ర క్లబ్ ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ వేడుకలను రోజుకో పేరుతో తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి సంబరాలు నిర్వహిస్తారని రోజుకో రకమైన




నైవేద్యం సమర్పిస్తారు అని ఆమె అన్నారు. పూలు వికసించే కాలంలో, జలాశయాల్లోకి సమృద్ధిగా నీళ్ళు చేరి పొంగిపొర్లే సమయంలో బతుకమ్మ పండుగ వస్తుంది అని భూమి, జలంతో మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది బతుకమ్మ పండుగ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ, వనం యాదమ్మ, నారని బాలమని, శిరందాసు సుదర్శన్ కళాశాల కరస్పాండెంట్ మల్లికార్జున్, ప్రిన్సిపాల్ గణేష్, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం సెంటర్ ఫర్ కెరియర్ సెంటర్లో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం... ఓయూ జెఏసీ చైర్మన్ గడ్డం అశోక్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 7.ఇబ్రహీంపట్నంలోని సెంటర్ ఫర్ కెరియర్ సెంటర్ లో విద్యార్థులపై జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఓయూ జేఏసీ చైర్మన్ గడ్డం అశోక్ కుమార్ పేర్కొన్నారు. సెంటర్లో జరిగిన దాడిని నిరసిస్తూ ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మత స్వేచ్ఛ ఉందని అది రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. ఇలాంటి తరుణంలో మత స్వేచ్ఛను ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ వాహిని ఆర్ఎస్ఎస్ వంటి కొందరు తమ విద్యార్థులపై తీవ్రంగా దాడి చేయడం తీవ్రంగా బాధ కలిగిస్తుందన్నారు ఇలాంటి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం అశోక్ ఓయుజెసి చైర్మన్ అదేవిధంగా ప్రభాకర్ బాధితుడు అనిల్ జ్ఞానేశ్వర్ అన్న యాదగిరి తదితర విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.



# సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కేఎల్ఆర్ భేటీ

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 7 :..మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధికి అధిక నిధులు వచ్చేలా కృషి చేస్తున్నారు మాజీ ఎమ్మెల్యే, ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇవాళ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కందుకూరు మండలంలో ఏర్పాటు కానున్న ఫోర్త్ సిటీ, మెట్రో కారిడార్, హెల్త్ ఎడ్యుకేషన్ హాబ్ పై కిచ్చెన్నగారు చర్చించారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎక్కువ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్కేపురం డివిజన్ లో నెలకొన్న సమస్యలను వేం నరేందర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మెట్రో స్టేషన్ కు అష్టలక్ష్మీ అమ్మవారి పేరు పెడితే బాగుంటుందని ఆలయ చైర్మన్ అంజయ్య గుప్తా కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారి నవరాత్రి ఉత్సవాల వల్ల ప్రజలలో భక్తి భావం పెంపొందుతుంది: భువనగిరి ఏసిపి రవి కిరణ్ రెడ్డి

వార్త మిర్రర్, యాదాద్రి: అమ్మ వారి నవరాత్రి ఉత్సవాల వల్ల ప్రజలలో భక్తి భావం పెంపొందుతుందని భువనగిరి ఏసిపి రవి కిరణ్ రెడ్డి, టీయూడబ్ల్యూజే కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ పేర్కొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వాడాయి గూడెం గ్రామం బొడ్రాయి సెంటర్లో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపం వద్ద సోమవారం రాత్రి మాజీ సర్పంచ్ రాసాల అమృత నరసింహ యాదవ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు అమ్మవారి మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల వల్ల ప్రజలలో ఆధ్యాత్మికత చింతనతో పాటు భక్తి భావం నెలకొంటుందని తెలిపారు. మండప నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించి ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాల నిర్వహించుకుని పోలీసులకు సహకరించాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలలో లో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సీఐ సంతోష్ కుమార్, మరియాల మాజీ సర్పంచ్



సత్యనారాయణ కళ్లెం కృష్ణ, జక్కుల చంద్రయ్య, బబ్బూరి సురేష్ గౌడ్, కళ్లెం సంపత్ గౌడ్, బబ్బూరి సుమన్ గౌడ్ ,నీల ఆంజనేయులు, గుండు రవి, సుమన్ యాదవ్, బన్నీ, భరత్ గౌడ్ మనోజ్ పాల్గొన్నారు.



## మహా చండి అవతారంలో పూజలు అందుకున్న అమ్మవారు ఆర్యవైశ్య మండల అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 07

చౌటుప్పల్ మండలం కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో మహా చండి అవతారంలో పూజలు అందుకున్న దుర్గామాత ఈ సందర్భంగా భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా దుర్గాదేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘాన్ని అభినందించారు అదేవిధంగా సంకల్ప శుద్ధితో అమ్మవారి నవరాత్రులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి అనుగ్రహం ఉంటుందని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించే ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, మంచి కంటి భాస్కర్ గుప్తా, పాలడుగు వెంకటేష్ గుప్తా, కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, దాచేపల్లి శ్రీనివాస్ గుప్తా, బొబ్బిళ్ళ మురళి,నాంపల్లి శ్రీనివాస్ గుప్తా తడకమళ్ళ శ్రీనివాస్ గుప్తా, సోమవారపు సత్తయ్య గుప్తా, చెరుకు అశోక్ గుప్తా, నీల సత్యనారాయణ గుప్తా, మిరియాల కనకయ్యగుప్త,తోట యాదయ్య గుప్తా,కామిశెట్టి వెంకటేశ్వర్ గుప్తా, సింగర్ కొండ శ్రీనివాస్ గుప్తా, కామిశెట్టి వెంకన్న గుప్తా, నీల రమేష్ గుప్తా, గట్టు ప్రభాకర్ గుప్తా, గట్టు రఘురాములు, ఉప్పల కృష్ణ గుప్తా, తదితరులు పాల్గొన్నారు..



## మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా దొంతం అలివేలు సంజీవ రెడ్డి

### - నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి అక్టోబర్ 07 వార్త మిర్రర్ :

చింతపల్లి మండల పరిధిలోని మాల్ లో ఊరే యాదయ్య గార్డెన్ లో నిర్వహించిన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.మార్కెట్ కమిటీ చైర్మన్ గా దొంతం అలివేలు సంజీవ రెడ్డి,వైస్ చైర్మన్ తో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కష్టకాలంలో కూడా పార్టీలు మారని వారిని గుర్తించి వారికి అవకాశాలు కల్పించడం జరిగిందని, యువకుడైన పాత దొంత అలివేలు సంజీవ రెడ్డి ని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ప్రజా సమస్యలు తీరుస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశాడని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన రీతిలో గౌరవం లభిస్తుందన్నారు. మార్కెట్ పరిధిలోని పలు మండలాల పార్టీ నాయకులకు డైరెక్టర్లుగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు.నూతన మార్కెట్ పాలకవర్గ సభ్యులు రైతుల కోసం కృషి చేయాలని, ప్రభుత్వం నుండి మార్కెట్ కమిటీకి నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి పల్లి నుండి చిన్న చెరువు మీదుగా రోడ్డు నిర్మాణాలు చేపట్టాలి




మిర్యాలగూడ, అక్టోబర్:-7 (వార్త మిర్రర్) మిర్యాలగూడలో నూతనంగా చేపట్టనున్న 4 ఫ్లైఓవర్స్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం ఏమ్మెల్యే బిఎల్ఆర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వీటితోపాటు పట్టణానికి దగ్గర్లో ఉన్న తాళ్లగడ్డ 3వ వార్డ్ మీదుగా మిర్యాలగూడ హౌసింగ్ బోర్డ్ లో ఉన్న చిన్న చెరువుపై బ్రిడ్జి నిర్మాణాలను పూర్తి చేస్తే పట్టణంలోని హౌసింగ్ బోర్డ్, ఈదుల గూడా మార్గం సులభతరం అవుతుందని ప్రజలు ఎమ్మెల్యే అధికారులను కోరుతున్నారు. యాదగిరి పల్లి రోడ్డు లోని తాళ్లగడ్డ నుంచి చుట్టు తిరిగి హౌసింగ్ బోర్డుకి రావడానికి 5కిలోమీటర్లు పడుతుంది. అదే చిన్న చెరువు మీద నుంచి ఒక్క బ్రిడ్జి వేయిస్తే ఒక్క కిలోమీటర్ లో హౌసింగ్ బోర్డు లేని ప్రధాన రహదారికి చేరుకోవచ్చు, ఈ ప్రాంతం నిత్యం ఉపాధి కార్మికులు కూలీలు విద్యార్థులు సుదూర ప్రాంతం లో ప్రయాణించి పట్టణానికి చేరుకుంటున్నామని ఉన్నారు. గతంలో జరిగిన మున్సిపల్ సమావేశాలలో ఈ బ్రిడ్జ్ నిర్మాణంపై పలు విజ్ఞప్తి పత్రాలను అధికారులకు అందజేశారు. కావున స్థానిక శాసనసభ్యులు అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు ఈ విషయంపై స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కేఎల్ఆర్ భేటీ

మహేశ్వరం వార్త మిర్రర్ అక్టోబర్ 7 : మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధికి అధిక నిధులు వచ్చేలా కృషి చేస్తున్నారు మాజీ ఎమ్మెల్యే, ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇవాళ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.కందుకూరు మండలంలో ఏర్పాటు కానున్న ఫోర్త్ సిటీ, మెట్రో కారిడార్, హెల్త్ %ం% ఎడ్యుకేషన్ హాబ్ పై కిచ్చెన్న చర్చించారు.స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎక్కువ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఆర్కేపురం డివిజన్ లో నెలకొన్న సమస్యలను వేం నరేందర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మెట్రో స్టేషన్ కు అష్టలక్ష్మీ అమ్మవారి పేరు పెడితే బాగుంటుందని ఆలయ ఛైర్మన్ అంజయ్య గుప్తా కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం అన్నదాన పోషకులు

### డాక్టర్ శ్వేతా ప్రియాంక - సుధీర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 07

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాంనగర్ కాలనీ 13వ వార్డులో గత 08 సంవత్సరాలుగా శ్రీ దుర్గా దేవి నవరాత్రులను కుల మతాలకు అతీతముగా అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టరు శ్వేతా ప్రియాంక - సుధీర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ శ్రీ దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని అన్నారు. రాంనగర్ లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. దుర్గాదేవి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అన్నదాన పోషకులు డాక్టర్ శ్వేతా ప్రియాంక సుధీర్ దంపతులను ఈ సందర్భంగా అభినందించారు. ఆ దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. డాక్టరు శ్వేతా ప్రియాంక - సుధీర్



చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్, దేపరాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిద్ధ గొని శ్రీకాంత్ గౌడ్, గౌరవ అధ్యక్షులు తూర్పునూరి నరసింహ గౌడ్, కడెం వెంకటేష్, యూత్ అధ్యక్షుడు మార్గం స్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో 5వ రోజు శరన్నవరాత్రి ఉత్సవాలు

### - శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జీవిత చరిత్ర



దేవరకొండ అక్టోబర్ 07 వార్త మిర్రర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శరన్నవరాత్రి మహొత్సవంలో భాగంగా 5వ రోజు సోమవారం నాడు శ్రీ వాసవి మాత పార్వతి దేవి అలంకారంతోను రాజేశ్వరి మాత శాకాంబరి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం సహస్ర కుంకుమార్చన తోపాటు ఆమనగల్ పీఠాధిపతులు శివానంద స్వామి ఆధ్వర్యంలో ప్రవచనాలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జీవిత చరిత్ర అందరూ తెలుసుకోవడానికి క్విజ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలలో గెలిచిన వారికి సముద్రాల కృష్ణయ్య విజయలక్ష్మి దామెర భరతయ్య విజయ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.అనంతరం తీర్థప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు వాసవి కళ్యాణ మండపం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అలంపల్లి నరసింహ జిల్లా మాజీ ఆర్యవైశ్య అధ్యక్షులు పానుగంటి మల్లయ్య దొడ్డి వెంకటే శ్వర్లు దొడ్డి అశోక్ వాసవి కళ్యాణమండపం కార్యదర్శి గుద్దేటి జంగయ్య కర్నాటి పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్ ఉప్పల శ్రీనివాసులు గట్టు మోహనయ్య కుంచకూరి అశోక్ గార్లపాటి దామోదర్ కుంచకూరి వెంకటేశ్వర్లు ఆలంపల్లి సూరయ్య పొంగునూరు శ్రీనివాసులు షీలా ధర్మయ్య వాసవి మహిళా సభ్యులు పాల్గొన్నారు.





## దేవరకొండ ఆర్టీసీ డిపో లో బతుకమ్మ సంబరాలు డిపోలో బతుకమ్మ ఆడిన ఆర్టీసీ ఉద్యోగులు సిబ్బంది

దేవరకొండ అక్టోబర్ 07 వార్త మిర్రర్

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో సోమవారం నాడు బస్ స్టేషన్ లో మహిళా సిబ్బంది బతుకమ్మ వేడుకల్ని ఘనంగా నిర్వహించారని డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా డీఎం రమేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు తెలియజేయాలని అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలకు తెలంగాణ నిలయమైతే అందుకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ అని ఆయన అన్నారు.ఇదొక పూల పండుగ. ఎక్కడా లేని విధంగా ప్రకృతిని పూజించే పండుగ అని దసరా నవ రాత్రుల వేళ తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే, తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబురం బతుకమ్మ పండుగ అని ఆయన అన్నారు.రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకునే గొప్ప పండుగ అని బతుకమ్మ విశిష్టతను వివరించారు. మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆడి అలరించారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

## విమ్స్ లో అత్యాధునిక వైద్య సేవలు



విశాఖపట్నం వార్త మిర్రర్ -మూడు నెలల్లో ఉచితంగా 1016 ఎండోస్కోపీలు -రాష్ట్రంలో ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీ శాస్త్ర చికిత్సలు చేస్తున్న తొలి ప్రభుత్వ ఆసుపత్రి - విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు విశాఖపట్నం: ఆరిలోవ ప్రాంతానికి చెందిన జగన్నాథ రావు (70) బ్రెయిన్ స్ట్రోక్ గురికావడంతో ఒక్కసారిగా పక్షవాతం తో కుప్పకూలిపోయాడు.. నిరుపేద కుటుంబానికి చెందినటువంటి జగన్నాథరావును నేరుగా విమ్స్ ఆస్పత్రికి తీసుకొని వచ్చారు.. న్యూరో మెడిసిన్ వైద్యులు ఆ రోగిని పరీక్షించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి బ్రెయిన్ స్ట్రోక్ కు గురైనట్లు గుర్తించారు దీనితో ఆయన కోలుకోవడానికి 55 వేల రూపాయలు విలువచేసిన ఇంజక్షన్ అందించి ఆరోగ్యం కుదుటపడేలా చేశారు.. దీంతో వారం రోజుల్లోనే పూర్తిగా కోల్కొని డిశ్చార్జ్ ఇంటికి వెళ్లారు.. ఇలా అనేక అత్యాధునిక వైద్య సేవలకు విమ్స్ ఆసుపత్రి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుంది.. విమ్స్ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవల వివరాలను సోమవారం విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు మీడియాకు వివరించారు. మూడు గంటల గోల్డెన్ అవర్ బ్రెయిన్ స్ట్రోక్ గురై కుప్పకూలిపోయిన వారికి గోల్డెన్ అవర్ గా మూడు గంటల సమయం ఉంటుందన్నారు.. ఆ సమయం లోపల రోగ్ కి సిటీ స్కాన్ నిర్వహించి ఇంజక్షన్ చేయటం వలన ప్రాణాపాయం నుంచి కోల్కొని ఆరోగ్యవంతులు కావచ్చు అన్నారు.. వేల రూపాయల ఖర్చుతో కూడుకున్నటువంటి ఈ వైద్య సేవలు విమ్స్ హాస్పటల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు..ఆరు నెలలలో 1016 ఎండోస్కోపీలు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రిలో మూడు వేల నుంచి 30 వేల వరకు ఉండే ఎండోస్కోపీలు.. కొలమస్కోపి.. ఈ ఆర్ సి పి.. ఎండో అల్ట్రా సోనోగ్రఫీ.. విమ్స్ ఆసుపత్రి నందు ఉచితంగా రోగులకు చేయటం జరుగుతుందన్నారు.. గడిచిన ఆరు నెలల్లో 1016 ఎండోస్కోపీలను ఉచితంగా నిర్వహించడం జరిగిందన్నారు..ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీలు రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో లేని విధంగా ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీ శాస్త్ర చికిత్సలను విమ్స్ ఆస్పత్రిలో నిర్వహించటం జరుగుతుందన్నారు.. లాప్రోస్కోపీ ద్వారా సర్జరీలు చేయటం వలన సర్జరీ కోత కుట్లు లేకుండా లాప్రోస్కోపిక్.. యు బి ఈ టెక్నిక్ ఎండోస్కోపిక్ డిసెక్టమి, పిట్యూటరీ సర్జరీలు, రోబోటిక్ సర్జరీలను చేయటం జరుగుతుందన్నారు. ఇటువంటి శాస్త్ర చికిత్సల చేయటం రాష్ట్రంలో మొదటి ప్రభుత్వ ఆసుపత్రిగా విమ్స్ గుర్తింపు పొందింది అన్నారు..సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీలో అత్యాధునిక సేవలు సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో క్లిష్టమైన సర్జరీలను అనగా లాప్రోస్కోపీ ద్వారా లివర్ అండ్ బిలియారీ ట్రాక్ట సర్జరీలు, స్ప్లినోరీనల్ షంట్, లాప్ స్ప్లినెక్టమి, గాస్ట్రెక్టమి ఏసోఫేజెక్టమి, డిస్టల్ పాంక్రీయటెక్టమి, లాప్ కొలొరెక్టల్ ఆపరేషన్.. డయాఫ్రగ్మటిక్ హెర్నియాస్ వంటి శాస్త్ర చికిత్సలు చేయటం జరుగుతుందన్నారు.. ఈ వైద్య సేవలను ఉత్తరాంధ్ర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు..



## మోత్కూర్ మండలంలో పలు కుటుంబాలకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు

మోత్కూర్ వార్త మిర్రర్ అక్టోబర్ 6 ఇటీవల వివిధ కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కొరకై అప్లై చేయుట కొరకై యూత్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్ కొనతం నరేందర్ రెడ్డి ను సంప్రదించగా వారువెంటనే స్పందించి ఆసుపత్రి బిల్లులు సేకరించి ఆలేరు మరియు తుంగతుర్తి శాసనసభ్యులు బీర్ల అవిలయ్య, మందుల సామెల్ కు అందించగా అట్టి బిల్లుల ద్వారా మంజూరు అయిన చెక్కులు తొంట మల్లమ్మ 59000,వేలు కేసారాపు ఇందిరా 47500, వేలుకంచర్ల రవీందర్ రెడ్డి 26500,వేలు ఈ రోజు లబ్ధిదారులకు లిముసిపట్ల మాజీ సర్పంచ్ లు ఫైళ్ల విజయ నర్సిరెడ్డి, తండా సత్తయ్య లి నేరుగా అందించారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూదగాని పాండు, దేవరపల్లి రంగారెడ్డి, విభాగం మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్,గడ్డం లక్ష్మయ్య,మహమ్మద్ సమీర్,భూషిపాక రమేష్ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెంట నగేష్,గొలుసులు దుర్గయ్య,అన్నెపు నర్సింహ,పల్లపు సమ్మయ్య,బొమ్మగాని ఉప్పలయ్య,శ్యామల ప్రకాష్ రెడ్డి,దామరోజు సోమలింగా చారి, మూల నర్సింహ,వంగారి రాములు,. కలిల్,భూషిపాక నరేష్,దేవరపల్లి అర్జున్ రెడ్డి,జంగా సోమరాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు